andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

సోమవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 41.8। కనిష్ఠం 23.6

కామారెడ్డి జిల్లా వార్తలు

5 మంగళవారం 15 ఏప్రిల్ 2025

వైభవంగా సుదర్శన నరసింహ హోమం

మాచారెడ్డి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో సోమవారం సుదర్శన నరసింహ హోమ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. దీనిలో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్, సిరిసిల్ల జిల్లాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, ఈవో శ్రీధర్‌రావు, డైరెక్టర్లు పాత లక్ష్మీరాజం, ఆలయ అర్చకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మహమ్మద్ నగర్‌లో కార్యక్రమాన్ని వీక్షిస్తున్న నాయకులు

భూభారతితో రైతులకు మేలు

● వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

మహమ్మద్ నగర్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన భూభారతి కార్యక్రమం రైతులకు మేలు చేకురుస్తుందని పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భూభారతి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు భూములపై పూర్తి సమాచారం, భూపత్రాల డిజిటలైజేషన్, పారదర్శక వ్యవస్థల అమలులో భూభారతి ముఖ్యపాత్ర పోషించనుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అంతేకాకుండా వ్యవసాయాన్ని నూతన సాంకేతికతలతో మేళవిస్తు రైతులకు మేలు చేసే విధంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్నిచేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ఏలే మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

● రైతులకు పంట సాగు, రక్షణపై శిక్షణ

దోమకొండ: మండలకేంద్రంలోని రైతువేదికలో రైతునేస్తం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాల సాగు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై ప్రముఖ శాస్త్రవేత్త అనిలాకుమారి, వేసవిలో కూరగాయల సాగుపై శాస్త్రవేత్త ప్రీతంగౌడ్, నాణ్యమైన ఉత్పత్తిపై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ జానయ్యలు వివరించారు. చివరగా భూభారతీ పోర్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏవో, సిబ్బంది పాల్గొన్నారు.



దోమకొండలో శిక్షణ తరగతులను వింటున్న రైతులు



కొత్త పట్టాదారులకు.. ఏదీ భరోసా?

- మార్చి 31లోపు రైతు భరోసా ఇస్తామన్న ప్రభుత్వం
- గడువు దాటినా.. రైతులకు అందని పెట్టుబడి సాయం
- జిల్లాలో రైతు భరోసాకు 3.27 లక్షల మంది రైతులు అర్హులు
- ఇందులో ఇప్పటి వరకు 2.90 లక్షల మందికి భరోసా నిధులు జమ
- కొత్త పట్టాదారులకు భరోసా నిధుల కోసం తప్పని నిరీక్షణ
- యాసంగి ముగుస్తున్నా.. అందని 'సాయం'

కామారెడ్డి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): జిల్లాలో రైతు భరోసా పథకం నిధులు చాలామంది రైతులకు ఇంకా అందలేదు. ప్రధానంగా కొత్త పట్టా పాసు పుస్తకాలు పొందిన వారికి భరోసా నిధులు జమ కాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్చి 31లోపు రైతు భరోసా నిధులు జమ చేస్తామని ప్రభుత్వం ఇది వరకే ప్రకటించింది. గడువు దాటినా చాలా మంది రైతులకు పెట్టుబడి సాయం అందక పోవడంతో నిధులు జమ అవుతాయా? కావా? అని అర్హులైన రైతులకు ఎదురు చూపులే మిగులుతున్నాయి. ప్రభుత్వం ఏర్పడిన మొదట్లో రైతులందరికీ పెట్టుబడి సాయాన్ని అందించింది. తర్వాత రెండు సీజన్‌లకు సాయం అందక పోవడం రైతు భరోసాపై ప్రభుత్వం సర్వే చేసి అర్హులైన వారిని గుర్తించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎకరాన రూ.6 వేల చొప్పున సంవత్సరానికి రూ.12 వేలు భరోసా నిధులు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ యాసంగి సీజన్ నుంచి గత జనవరి 26న భరోసా పథకాన్ని ప్రారంభించింది. అప్పటి నుంచి విడుతల వారిగా పెట్టుబడి సాయం నిధులను రైతుల ఖాతాలో ప్రభుత్వం జమచేస్తు వస్తుంది. ఇప్పటికీ పూర్తిస్థాయిలో రైతులకు పెట్టుబడిసాయం అందలేదు.

104 వ్యవసాయ క్లస్టర్‌లు

జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్ పరిధిలో మొత్తం 25 మండలాల్లోని 104 వ్యవసాయ క్లస్టర్‌లు ఉన్నాయి. ఈ క్లస్టర్‌ల పరిధిలో 5,15,920 ఎకరాలలో వివిధ పంటలు సాగవుతున్నాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకానికి 3,27,713 మంది రైతులు అర్హులుగా గుర్తించారు. వీరి వివరాలను రైతు భరోసా పథకం నిధులను జమచేసేందుకు ప్రభుత్వానికి నివేదించి ట్రేజరీకి సమర్పించారు. వీరందరికీ రైతు భరోసా కింద రూ.311.27 కోట్లు నిధులు అవసరం కానున్నాయి. ఈ నేపథ్యంలో జనవరి 26 నుంచి భరోసా పథకాన్ని ప్రభుత్వం అమలు చేసింది. పైలెట్ ప్రాజెక్ట్ కింద ఒక్కో మండలంలో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులైన గ్రామాలకు నిధులను జమ చేసింది. ఇలా మొదటి విడుతలో జిల్లాలో ఎంపిక చేసిన 22 గ్రామాల పరిధిలో 13,917 ఎకరాలకు రూ.8.35 కోట్ల నిధులను విడుదల చేసి రైతుల ఖాతాలో జమ చేసింది. అంతేకాకుండా ఇలా ఇప్పటివరకు మూడు విడతల్లో రైతు భరోసా పథకం కింద మూడెకరాల వరకు ఉన్న రైతులకు నిధులను ఖాతాలో జమ చేస్తూ వస్తోంది.

20 శాతం మందికి అందలేదు

జిల్లాలోని రైతుపెట్టుబడి సాయం నిధులు ఇంకా 20 శాతం మంది రైతులకు అందలేదు. జిల్లావ్యాప్తంగా భరోసా పథకానికి 3.27 లక్షల మంది రైతులు అర్హులుగా గుర్తించారు. ఇందులో ఇప్పటి వరకు 2.90 లక్షల మంది రైతులకు సుమారు రూ.250 కోట్లు పెట్టుబడిసాయాన్ని ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేసింది. ఇంకా చాలామంది రైతులకు భరోసా నిధులు జమ కాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడు ఎవరికీ రైతు భరోసా వస్తుందో? ఎవరికి రావడం లేదో? అర్థం కాని పరిస్థితి ఏర్పడింది.

కొత్త పట్టాదారుల నిరీక్షణ

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కొత్త పట్టాదారుల్లో ఏ ఒక్కరికి భరోసా సాయం అందలేదు. 2024 జనవరి 1 నాటికి పట్టాపాసు పుస్తకాలు ఉన్న వారందరికీ ఎకరానికి రూ.12 వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. గత జనవరిలో దరఖాస్తులను స్వీకరించారు. ధరణి డాటా ఆధారంగా బ్యాంక్ అకౌంట్ వివరాలను ఏఈవోలకు అప్‌డేట్ చేశారు. కానీ ఇంతవరకు కొత్త పట్టాదారులకు భరోసా నిధులు జమ కాలేదు. రైతు భరోసా పంపిణీ ప్రారంభించి రెండునెలలు పూర్తయినా.. ఇప్పటి వరకు 5 ఎకరాలు ఉన్న రైతులకు రైతు భరోసా జమ చేసినట్లు ప్రభుత్వం చెబుతుంది. కానీ అందులో అర్హులైన ఎంతోమంది రైతులకు పెట్టుబడిసాయం అందలేదు.

ఆందోళనలో అన్నదాతలు

యాసంగి సీజన్ ముగుస్తున్నప్పటికీ రైతు భరోసా పెట్టుబడి సాయం అందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మార్చి 31లోగా అర్హులైన రైతులందరికీ పెట్టుబడి సాయం అందజేస్తానని ప్రభుత్వం ప్రకటించింది.



గడువు ముగిసినప్పటితికీ పూర్తిస్థాయిలో రైతులందరికీ పెట్టుబడి సాయం నిధులు జమ కాలేదు. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు పథకం పెట్టుబడి సాయం కింద ఎకరానికి రూ.5 వేలు ఇవ్వగా.. ప్రస్తుత ప్రభుత్వం రైతు భరోసా కింద రూ.6 వేల చొప్పున అందిస్తోంది. అయితే ఈ పథకం కింద ఇప్పటికి చాలా మంది రైతులకు భరోసా నిధులు అందలేదు. ఎకరం, రెండు, మూడు ఎకరాలలోపు రైతులకు విడుతల వారీగా నగదు జమచేస్తుంది. కాని కొందరికి నగదు జమకాకపోవడంతో బ్యాంకుల చుట్టు ప్రదక్షిణ చేస్తున్నారు. ఎందుకు డబ్బులు పడలేదని వ్యవసాయ అధికారులను ప్రశ్నిస్తున్నారు. వివిధ కారణాలతో నగదు జమ కాలేదని వారు చెబుతున్నారు. కొందరు రైతులు సేవింగ్ ఖాతాలకు బదులు పంట రుణం ఖాతా నెంబర్‌లు ఇచ్చారని ఆధార్, బ్యాంక్ పాస్ బుక్కుల పేర్లలో తప్పిదాలు, భూములు కొనుగోలు చేసిన కొత్త రైతుల, తదితర కారణాలతో నగదు జమ కాలేదని వివరాలు పరిశీలించి రైతులకు తెలియజేస్తున్నారు.

మహనీయుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలి

● జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ నాయక్ ● ఘనంగా డా.బీఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ● పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు

కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మహనీయుల ఆశయాలకు అనుగుణంగా సమాజంలోని ప్రజలు నడుచుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌చందర్‌నాయక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి అన్నారు. సోమ వారం అంబేద్కర్ జయంతి సందర్భంగా కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి, కమాన్ వద్ద గల అంబే ద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ జీవితాంతం పోరాడారని అన్నారు. భారత రాజ్యాంగంను ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగంగా తయారు చేయడానికి అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. వెనుకబడిన వర్గాలు అందరితో సమానంగా ఆర్థిక, సామాజిక, రాజకీయ అంశాలలో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన ఆర్థికవేత్త అని అన్నారు. చదువుకే వ్యక్తుల తలరాతను మార్చే శక్తి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ ఈడీ దయానంద్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రజిత, ఆర్డీఓ వీణ, తహసీల్దార్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే, ఎస్పీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఏఎస్పీలు చైతన్యరెడ్డి, నరసింహరెడ్డిలు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన అవిశ్రాంత కృషి, సమ్మిళిత సమాజాన్ని నిర్మించడంలో ఆయన కృషి అందరిని స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఈ మహనీయులను స్మరిస్తు మాతృ దేశానికి మనవంతు సేవచేయడమే వారికి మనం ఇచ్చే ఘన నివాళి అన్నారు. యువత అంబేద్కర్ జీవితం, బోధనల నుంచి ప్రేరణ పొంది, రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం, స్వేచ్ఛ, సొదరభావం యొక్క విలువలను నిలబెట్టడానికి కృషిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బీ సీఐ తిరుపయ్య, ఇన్స్‌పెక్టర్ జార్జ్, ఆర్ఐ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి: మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్), అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో మొట్టమొదటిసారిగా రాష్ట్ర చరిత్రలో అంబేద్కర్ జయంతి సందర్భంగా తీథీవీ యూనిట్ల రక్తాన్ని సేకరించి ఆదర్శంగా నిలవడం జరిగింది అని కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్ అన్నారు. రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో రక్తదానానికి ముందుకు వచ్చిన రక్త దాతలకు, ఈ శిబిరం విజయవంతం చేయడానికి సహకరించిన డాక్టర్ బాలు, జమీల్ హైమాద్, శివాజీ లకు తలసేమియా పురస్కారాలను అందజేసి సన్మానించారు. ఈ శిబిరంలో పాల్గొని రక్తదాతలను అభినందించడమే కాకుండా రక్తదానం చేసిన ఎంఈవో రామస్వామి, ఎస్సై వెంకటేశ్వర్లు, ఎల్లారెడ్డి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నిజాం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కపిల్‌రెడ్డిలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాష్, అధ్యక్షులు జమీల్, ఉపాధ్యక్షులు వెంకటరమణ, ఎర్రం చంద్రశేఖర్, ఎస్సీ సెల్ ఎల్లారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు గైని శివాజీ, మాజీ సర్పంచ్ సంజీవులు, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్యామ్ రావు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు కొంగల వెంకటి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మండల చైర్మన్ నల్లవెల్లి కపిల్ రెడ్డి, సేవాదళ్ సంఘ జిల్లా అధ్యక్షుడు లింగాగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

బాన్సువాడ టౌన్: భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం బాన్సువాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ సలహాదారు , ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి , రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ కాసుల బాల్‌రాజ్‌లు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని ఆయన చూపిన బాటలో నడుచుకోవాలని సూచించారు. బీజేపీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. దారిపొడవునా జైబీం నినాదాలతో హోరెత్తించారు. సీపీఎం నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. ఆయా ఉపాధ్యాయ , ఉద్యోగ సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అలాగే, సబ్ కలెక్టర్ కార్యాలయంలో సిబ్బంది అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ , బీజేపీ , సీపీఎం నాయకులు , కార్యకర్తలు , అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు , ఉద్యోగ , ఉపాధ్యాయ నాయకులు తదితరులున్నారు.

మద్నూర్: బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు గుర్తు చేశారు. సోమవారం మద్నూర్ మండల కేంద్రంలోని పెద్ద శక్కర్గ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశ ప్రజలకు సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని, భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ ఎనలేని కృషి చేశారన్నారు. దేశానికి ఆయన అందించిన సేవలు మరువలే లేనివని, అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారన్నారు.. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకుని ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సాయిలు, ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్, మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య, మాజీ ఎంపీటీసీ హనుమంతరావు దేశాయి, విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్, నాయకులు హనుమంతు స్వామి, మచ్ కురి సంతోష్, బండి హనుమాన్లు, తదితరులు పాల్గొన్నారు.

పిట్లం: భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబెత్కర్ ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరం కృషి చేద్దామని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. సోమవారం పిట్లంలో అంబేద్కర్ జయంతీ సందర్భంగా ఆ మహనీయుడి విగ్రహానికి పూల మాలలు వెసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ఆ తర్వాత.. మార్దండ గ్రామంలో అంబేద్కర్ విగ్రహని ఎమ్మెల్యే ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ప్రజలకు అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని అన్నారు. దేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ ఎంతో కృషి చేశారన్నారు. ఇందులో ఏఎంసీ వైస్ చైర్మెన్ కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు హన్మండ్లు, రాంరెడ్డి, శివ, ఇమ్మురోజ్, గంగరాం, నాయకులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: రాజ్యాంగ సిద్ధాంతకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగాన్ని రాసిన గొప్ప మేధావి అంబేద్కర్ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. అంతకుముందు కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే ఎమ్మార్పీఎస్ నాయకులు శివానందం, బబ్లు, పద్మారావు, మర్లు సాయి బాబా, సాయిలు, అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు ఆదిమూలం సతీష్ కుమార్ జయంతి వేడుకలు నిర్వహించారు. బిజెపి ఆధ్వర్యంలో బిజెపి మండల అధ్యక్షుడు నర్సింలు, పట్టణ అధ్యక్షుడు రాజేష్, బత్తిని దేవేందర్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళ్లు అర్పిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్, తదితరులు



మద్నూర్‌లో జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే



పోలీసులు సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్

ఇసుకను తోడేస్తున్నారు!

● ఎల్లారెడ్డి మండలంలోని స్థానిక వాగుల నుంచి యథేచ్ఛగా ఇసుక తరలింపు

వివరాలు 7వ పేజీలో...

అంబేద్కర్ జయంతిలో ఫ్లెక్సీ వివాదం

● లింగంపేటలో ఫ్లెక్సీని తొలగించిన పోలీసులు
● సీఐ తీరుకు నిరసనగా అంబేద్కర్ సంఘం రాస్తారోకో ధర్నా

లింగంపేట, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలకేంద్రంలో సోమవారం అంబేద్కర్ విగ్రహం పక్కన ఫ్లెక్సీ ఏర్పాటు కాస్త వివాదానికి దారి తీసింది. బీఆర్ఎస్ నేతల ఫొటోలు ఫ్లెక్సీ ఉండడంతో.. సమాచారం అందుకున్న పోలీసులు ఫ్లెక్సీని తొలగించడంతో స్థానికంగా ఉద్రిక్తత నెలకొంది. వివరాల్లోకి వెళితే.. అంబేద్కర్ జయంతి సందర్భంగా లింగంపేట అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం పక్కనే ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీలో మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఫొటో, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితల ఫొటోలు ఉన్నాయి. దీంతో అంబేద్కర్‌కు రాజకీయాలతో సంబంధం లేదని.. అందువల్ల అంబేద్కర్ విగ్రహం పక్కన రాజకీయ నాయకుల ఫ్లెక్సీని వెంటనే తొలగించాలని గ్రామానికి చెందిన పలువురు పోలీసులకు, పంచాయతీ కార్యదర్శికి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న ఎల్లారెడ్డి సీఐ రవీందర్‌నాయక్ అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చి పంచాయతీ కార్యదర్శి ద్వారా ఫ్లెక్సీని తొలగించారు. విగ్రహానికి 50మీటర్ల దూరం వరకు ఎలాంటి ఫ్లెక్సీలు ఉండొద్దని పోలీసులు చెప్పడంతో.. అక్కడే సమీపంలో ఉన్న కాంగ్రెస్ నాయకుల ఫ్లెక్సీలను కూడా తొలగించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. దీంతో సీఐ అంబేద్కర్ యువజన సంఘం నాయకులతో కాస్త దురుసుగా మాట్లాడారు. కోపోద్రిక్తులైన సంఘం నాయకులు సీఐ రవీందర్ దళితులను అవమానపర్చాడని, అంబేద్కర్ జయంతి రోజే అంబేద్కర్‌ను అవమానపరిచి ఉత్సవాలను అడ్డుకున్నాడంటూ లింగంపేట ప్రధాన రహదారిపై బైఠాయించారు. సీఐ డౌన్ డౌన్ అంటు నినాదాలు చేశారు. సీఐ ఒక పార్టీకి సపోర్ట్‌గా మాట్లాడుతున్నాడని, అంబేద్కర్‌ను అవమానపరిచాడని మండిపడ్డారు. సుమారు గంట పాటు సంఘ సభ్యులు రాస్తారోకో చేశారు. ఆందోళన విరమించాలని సీఐ కోరగా.. వారు వినలేదు. దీంతో బలవంతంగా కొందరిని పోలీస్‌స్టేషన్‌కు తరలించే ప్రయత్నం చేయగా.. పోలీసులకు, దళిత సంఘ నాయకులకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. తోపులాటలో అంబేద్కర్ గ్రామ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ ముదాం సాయిలు ప్యాంటు ఊడిపోయింది. అయినా పోలీసులు వదలకుండా డ్రాయర్‌పైనే పోలీసు జీపులో ఎక్కించుకుని తీసుకువెళ్లారు. అతనితో పాటు మరో నలుగురిని సైతం పోలీసులు లింగంపేట స్టేషన్‌కు తీసుకువెళ్లారు. దీంతో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు.. బీఆర్ఎస్ నేతలతో పాటు జిల్లాలోని పలు గ్రామాల దళిత సంఘాల నాయకులు విషయాన్ని ఫోన్ చేసి చెప్పడంతో వారంతా వెంటనే లింగంపేటకు తరలొచ్చారు. సుమారు ఆరు గంటల పాటు ప్రధాన రహదారిపై ఆందోళన కొనసాగించారు. సీఐ తమకు సారీ చెప్పాలని, పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసిన వారిని వెంటనే ఇక్కడకు తీసుకురావాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దీంతో సమాచారం అందుకున్న కామారెడ్డి సీఐ చంద్రశేఖర్‌రెడ్డితో పాటు ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట, గాంధారి, తాడ్వాయి పోలీస్‌స్టేషన్‌లకు చెందిన ఎస్సైలు పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలతో లింగంపేటకు తరలొచ్చారు. ఈ సమయంలోనే తెలుసుకున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ ధర్నా ప్రాంతానికి చేరుకుని అంబేద్కర్ యువజన సంఘాల నాయకులకు మద్దతు తెలిపాడు. దీంతో ఏం జరుగుతుందోనని స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న బాబాన్సువాడ డీఎస్పీ సత్యనారాయణను ఘటనా స్థలికి చేరుకొని అంబేద్కర్ యువజన సంఘ సభ్యులతో పాటు మాజీ ఎమ్మెల్యే సురేందర్‌తో మాట్లాడారు. అరెస్టు చేసిన వారిని తీసుకువస్తామని, దళితులపై దురుసుగా మాట్లాడిన సీఐపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని మాట ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద జెండాను ఎగురవేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సీఐ రవీందర్ నాయక్‌పై ఫిర్యాదు చేశారు. కాగా.. ముందు జాగ్రత్త చర్యగా లింగంపేటలో పోలీసు బలగాలను మోహరించారు.



సీఐ తీరుకు నిరసనగా ధర్నా చేస్తున్న అంబేద్కర్ సంఘ నాయకులు

అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ



అగ్నిమాపక శాఖ అధికారులతో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. సోమవారం బోధన్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి అగ్నిమాపక శాఖ అధికారి బీ.శ్రీనివాస్, సిబ్బంది రాహుల్, వంశీకృష్ణా రెడ్డి, శ్రీనివాస్, నజీమ్, ఆనంద్, శ్రీనివాస్ గౌడ్, మొసిన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

జింక పిల్లను అటవీశాఖకు అప్పగింత



కల్లూర్‌లో జింక పిల్లను అటవీశాఖ అధికారులకు అప్పగిస్తున్న దృశ్యం

కోటగిరి,ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): పోతంగల్ మండలంలోని కల్లూర్ గ్రామంలో సోమవారం జింక పిల్లను స్థానికులు అటవీశాఖ అధికారులకు అప్పగించారు. గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో తప్పిపోయిన జింకపిల్ల కనబడింది. 10రోజుల వయసు గల జింకపిల్లను కుక్కలు వెంబడించి చంపి వేస్తాయోమోనన్న ఆలోచనతో గ్రామస్థులు అటవీశాఖ అధికారులకు అప్పగించారు. వర్ని అటవీశాఖ అధికారి సురేష్ కల్లూర్ గ్రామానికి చేరుకుని జింకపిల్లను స్వాధీనం చేసుకున్నారు. గ్రామస్థులు వన్యప్రాణులను కాపాడేందుకు చేసిన ప్రయత్నాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగాప్ప, రమేష్, రామాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారం కోసం ఆడబిడ్డలను ఇబ్బందిపెడతారా ?



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

వేల్పూర్, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ నాయకులు అధికార దర్పం ప్రదర్శించడానికి ఆడబిడ్డలను ఇబ్బంది పెడుతారా అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. సోమవారం వేల్పూర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ లో జాప్యం చేస్తు లబ్ధిదారులైన ఆడబిడ్డలను ఇబ్బంది పెటవద్దన్నారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లి చేయాలంటే ఎన్ని కష్టాలు ఉంటాయో తెలిసిన నాయకుడిగా కేసీఆర్ కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకాన్ని ప్రారంభించారన్నారు. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి 16 నెలలు అవుతున్నప్పటికి తులం బంగారం కాదుగని తులం ఇనుము కూడా ఇచ్చిన దాఖాలు లేవు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నుండి ఇప్పటి వరకు చెక్కులు అందుకున్న ప్రతీ ఒక్క ఆడబిడ్డకు తులం బంగారం ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఇప్పటి వరకు అమలులో ఉన్న ఈ జీవో ప్రకారం కల్యాణలక్ష్మీ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే ఎంచుకున్న తేదీ, వేదికలో ఎప్పుడు పంపిణీ చేయాలో ఎమ్మెల్యే మాత్రమే నిర్ణయిస్తార న్నారు. బాల్కొండ నియోజక వర్గంలో విడుతల వారిగా మంజూరైన సుమారు 847 చెక్కులు వచ్చాయని ఆ చెక్కులను లబ్ధిదారులకు తొందరగా అందజేయాలాన్నరు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల పార్టీ అధ్యక్షుడు తాజ మాజీ ఎంపీపీ, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇద్దరు బాలికల అదృశ్యం

నవీపేట,ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): మండలంలోని అభంగపట్నంకు చెందిన గంధం సవిత అనే 15సంవత్సరాల బాలిక, గంధం అంకుశ అనే 16 సంవత్సరాల బాలికలు అదృశ్యమయ్యారని ఎస్సై వినయ్ తెలిపారు. ప్లాస్టిక్ డబ్బాలు ఏరుకుని వీరు జీవించే వారనిఅన్నారు. ఈ నెల 10న ఉదయం ప్లాస్టిక్ డబ్బాలు ఏరుకోవడానికి బయటకు వెళ్లగా సాయంత్రం వరకు వారు ఇంటికి చేరుకోలేదని అన్నారు. వీరి ఆచూకీ గురించి తెలిసిన వారు బంధువుల ఇళ్లలో వెతికినప్పటికీ సమాచారం లభించలేదని, సోమవారం బాధిత కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. వీరికి గతంలోనే వివాహలు అయ్యాయని బయటకు వెళ్లిన సమయంలో వీరి వద్ద కనీసం ఫోన్ కూడా లేదనిఎస్సై వివరించారు.

ఉరేసుకోబోయిన వ్యక్తిని కాపాడిన పోలీసులు

వర్ని,ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): ఇంట్లో దూలానికి ఉరేసుకోబోయిన వ్యక్తిని సోమవారం పోలీసులు కాపాడిన సంఘటన వర్ని మండలం అఫంది ఫారంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గుగులోత్ శివాజీ(30)ఇంటి తలుపులు మూసుకుని లాక్ చేశాడు. దీంతో స్థానికులు 100నంబర్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే కానిస్టేబుళ్లు అనిరుద్, అజయ్‌లు సంఘటన స్థలానికి చేరుకున్నారు. విధి నిర్వహణలో చాకచక్యంగా వ్యవహరించి ఇంటి తలుపులు బద్దలు కొట్టారు. ఉరేసుకోబోయిన శివాజీని రక్షించి వర్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇద్దరు కానిస్టేబుళ్లను ఎస్సై అభినందించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మాక్లూర్, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి):మాక్లూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చిక్లి గ్రామానికి చెందిన ర్యావని చిన్నగంగారాం (48) అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం గ్రామ సొసైటీ గోదాం దగ్గర అదే గ్రామానికి చెందిన కారం నవీన్ అనే వ్యక్తి ర్యావని చిన్న గంగారాంను పాత కక్షల నేపథ్యంలో ట్రాక్టర్‌తో ఢీకొట్టి గాయపర్చగా వెంటనే అతనిని అతని కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మరణించారు.మృతుని కుమారుడు ఫిర్యాదు మేరకు హత్యకేసుగా నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కోటగిరి ఎస్సైగా సునీల్ కుమార్

కోటగిరి,ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): కోటగిరి ఎస్ఐగా సునీల్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సునీల్ కుమార్ ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎస్ఐగా పని చేసిన సందీప్ వీఆర్‌కు బదిలీ అయ్యారు. సందీప్ సుమారు రెండేళ్ల పాటు కోటగిరి ఎస్ఐగా పని చేశారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ సునీల్ కుమార్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకై ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



ఆర్మూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి



బోధన్‌లో ..



నందిపేటలో..

పెర్కిట్,ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి):అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తావద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన వెంట బీజేపీ రాష్ట్ర నాయకులు పల్లె గంగారెడ్డి, కంచెట్టి గంగాధర్, పాలెపు రాజు, మందుల బాలు, జెస్సు అనిల్, తదితరులున్నారు. అందేవిదంగా దళిత సంఘం నాయకులు చంద్రయ్య, కొక్కెర భూమన్న, పింజ భూమేశ్వర్, అర్గుల్ సురేష్, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. సీపీఐ(ఎంఎల్) నాయకులు వి. ప్రభాకర్, దేవారాం, ముత్తెన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ నాయకులు ఆశన్నగారి రాజేశ్వర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే ఏఎంసీ చైర్మన్ సాయిబాబాగౌడ్, అయ్యప్ప శ్రీనివాస్, కోల వెంకటేష్, ఇతర కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

కోటగిరి: కోటగిరి, పొతంగల్ మండలాల్లో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఆయా రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివప్రసాద్, ప్రశాంత్, శ్రీనివాస్, హరికృష్ణ, వినోద్ కుమార్, గజేందర్, సాయినాథ్, గణేష్, రాంరాజ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నవీపేట: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. నవీపేట, మహంతం, నాళేశ్వర్, బినోల, నందిగామ, జన్నేపల్లి తదితర గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన వికాస్ సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు తెడ్డు పోశెట్టి, ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు. మండలంలోని జన్నేపల్లిలో సోమవారం జరిగిన భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో మల్కాజీగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గౌరు రాజు, సంజీవ రావు, పిట్టల భూమయ్య, పంచాయతీ కార్యదర్శి కవిత పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి:మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలను దళిత సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. జక్రాన్‌పల్లి, అర్గుల్, కొలిప్యాక్, సికింద్రాపూర్, మునిపల్లి, లక్ష్మాపూర్, నారాయణపేట్, బ్రాహ్మణ్‌పల్లి, తొర్లికొండ, పడకల్, కేశ్‌పల్లి, కలిగోట్, చింతలూర్ గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామాల విడిసి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వర్ని: వర్ని మండలంలో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీనగర్ గ్రామంలో టీడీపీ నాయకులు బి.విఠల్, కాంగ్రెస్ నాయకులు నేమాని వీర్రాజు తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

మోస్రా: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చందూర్, మోస్రా మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో, తాండల్లో ఆయన విగ్రహానికి రంగులతో అద్ది క్షీరాభిషేకం చేసి పూలమాల వేసి హృదయపూర్వకంగా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల చందూర్, మోస్రా మండల నాయకులు, మండల నాయకులు, ప్రభుత్వ అధికారులు, ఆయా పార్టీల కార్యకర్తలు, గ్రామాల ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలు కమ్మర్‌పల్లి మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరుపుకున్నారు.కార్యక్రమంలో టీపీసీసీఅధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్, జిల్లా నాయకులు పడిగెల ప్రవీన్, మార్కెట్ కమిటి అధ్యక్ష ఉపాధ్యక్షులు పాలేపు నర్సయ్య, సుంకెట బుచ్చన్న, సుంకెట రవి, బుచ్చి మల్లయ్య, కార్యదర్శి గంగజమున, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా మండలంలో దళిత సంఘాలు, బీజేపీ పార్టీ అద్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులుర్పించారు.

ఎడపల్లి: ఎడపల్లి మండలంలో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఆయా రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, అధికారులు ఘనంగా నిర్వహించారు. ఎడపల్లి మండల కేంద్రంలోని సాటాపూర్ గేటు వద్ద అంబేద్కర్ విగ్రహానికి బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలు గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్ కుమార్ గౌడ్, శంకర్ నాయుడు, డల్లా సురేష్, మేతరి గంగాధర్, బంజ కామప్ప, ఇంద్రకరణ్, కూరెళ్ళ శ్రీధర్, దండెం సాయిలు, తాడెం ఇస్త్రారి, సరిదాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు, అన్ని గ్రామాల అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్:భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బీఆర్ అంబేద్కర్‌ను ప్రతీ ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. వేల్పూర్ జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలో ఆయన పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన నీలిరంగ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ గొప్ప మేదావి, మానవత వాది బీఆర్ అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ రమేష్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దళిత సంఘాల నాయకులు తాళ్ళ మోహన్‌దాస్, కాంతి, ప్రశాంత్, భాలకిషన్, స్వామి, రవి, చరణ్, కేతన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన డీసీసీబీ చైర్మన్, నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి సునీల్‌కుమార్‌రెడ్డి వేల్పూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలో డీసీసీబీ చైర్మన్ రమేష్‌రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సునీల్‌కుమార్‌రెడ్డిలు పాల్గొని అంబేద్కర్ విగ్రహ నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మం డల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని బార్ అసోసియేషన్ భవన్‌లో న్యాయవాదులు అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు భూపతిరెడ్డి, క్రిష్ణపండిత్, తులసిదాస్ క్రాంతి, జగదీష్, జగన్, మురళిదార్, శ్రీదర్,రమేష్, కిష్టయ్య, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సీపీఎం డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్, పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్యలు అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్ర మంలో పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు ప్రిన్స్, సీపీఎంఎల్ న్యూడెమెక్రసీ డివిజన్ కార్యదర్శి దాసు, ఐఎఫ్‌టీయు జిల్లా ఉపాధ్యక్షుడు సూర్య శివాజీ తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: ప్రపంచ దేశాలకు ఆదర్శం భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అని పీసీసీ డెలిగేట్ గంగాశంకర్ అన్నారు. సోమవారం బోధన్ పట్టణంతో పాటు సాలూర, బోధన్ మండలంలోని అన్ని గ్రామాలలో, పట్టణంలోని అన్ని వార్డులలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్, తహసీల్దార్ విఠల్, మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాషామొయినోద్దీన్, నాయకులు గిర్దావర్ గంగారెడ్డి, తూము శరత్ రెడ్డి, ధూప్‌సింగ్, బెంజరి గంగారాం, ఆనంపల్లి ఎల్లమయ్య, తలారి నవీన్, దాము, ఈశ్వర్, నీరడి రవి, కొండ్ర వెంకటి, కారం స్వామి, దేవేందర్, మోచి శంకర్, విద్యాసాగర్, పెర్క స్వామి, యువత పాల్గొన్నారు.

భీమ్‌గల్:తన కేంద్రంలోని బడాభీమ్‌గల్ చౌరస్తా వద్ద భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్‌కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కన్నె సురేందర్, సర్వ సమాజ్ అధ్యక్షుడు నీలం రవి, ఉపాధ్యక్షుడు మోహన్, క్యాషియర్ హరీష్, కార్యదర్శి పర్స నవీన్, కండె కాంతయ్య, సోమిడి దేవీదాస్, గణేష్, గడాల ప్రసాద్, జేజే నర్సయ్య, అనంత రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొదిరే స్వామి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు కనికరం మధు, బహుజన నాయకులు పాల్గొన్నారు.

ఆలూర్:ఆలూర్ మండలం మచ్చర్ల గ్రామం లో బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహిం చా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్మూర్ మండల ఎంపీపీ పస్క నర్సయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, అంబేద్కర్ సంఘం నాయ కులు, యువజన సంగం నాయకులు, మాజీ ఎంపీటీసీ మంతెన, సం జీవ్, మార్ల ప్రభాకర్, సమీర్, పచ్చుక రాములు, చిన్న గంగారాం, మార్ల శివకుమార్, సామెల్, మంగ్లారం నవీన్, రొడ్డ రాజేశ్వర్, స్వరూప, సవిత, చెన్నవ్వ, లత,పాల్గొన్నారు.

మెండోర: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి అన్నారు. మండలంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రెంజల్: భారత రాజ్యాంగ నిర్మాత, విశ్వ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి తహసీల్దార్ శ్రావణ్ కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో రవీ, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ చంద్రమోహన్, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం చిన్నయ్య అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి మార్గ నిర్దేశం చేసిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్:వేల్పూర్ మండలం గ్రామాలలో సో మవారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలోని దళిత సంఘాలు,గ్రామాభివృద్ధి కమిటి, అంబే ద్కర్ సంఘాలకు చెందిన నాయకులు, సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

మోర్తాడ్:మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం వివిధ పార్టీల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పుప్పాల నరేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీజేపీ నాయకులు తీగెల రమేష్, బోగ దేవేందర్, సంపత్, కాంగ్రెస్ నాయకులు గిర్మాజి గోపి, ప్రవీణ్, గిర్మాజి గంగాధర్, శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తీగెల సంతోష్, ఆనంద్, రంజిత్, మహిపాల్, నవీద్, పాల్గొన్నారు.

నందిపేట: మండలంలోని నందిపేట, తల్వేద, కంఠం, లక్కంపల్లి, వెల్మల్, జోర్‌పూర్, ఖుద్వాన్‌పూర్ తదితర గ్రామాల్లో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, యువకులు, మహిళలు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేగాం గంగారెడ్డి, నాయకులు ఎస్‌కె జావెద్, ఎడ్డిగారి నిఖీల్, తిమ్మల పోశెట్టి, యూసుప్ తదితరులు ఉన్నారు.టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో..ఆర్మూర్ బైపాస్ రోడ్డులో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మచ్చర్ల సాగర్, నాయకులు బాల గంగాధర్, వెల్మల్ రాజన్న, కొత్తూర్ భరత్, ఏర్రటి మోహన్, రఫీక్, గంధం సాయిలు, తాటికాయల సాగర్ తదితరులు ఉన్నారు.బీజేపీ ఆధ్వర్యంలో నంది పేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ సభ్యులు ఎలిగేటి రాజు, నాయకులు నాగ తారక, ఉన్నారు.

దోమకొండ: దోమకొండ మండలంలోని అన్నిగ్రామాల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయాగ్రామాల నాయకులు నర్సింలు, సంతోష్‌రెడ్డి, గోపాల్ రెడ్డి, ఈశ్వర్‌గౌడ్, రాజం,విఠల్,కలీం, రసూల్, నరేష్, నర్సింలు పాల్గొన్నారు.



భీమ్‌గల్‌లో..



మచ్చర్లలో..



మోర్తాడ్‌లో..



జాన్కంపేట్‌లో..

ఉమ్మడి జిల్లాలో 1250 కొనుగోలు కేంద్రాలు



వేల్పూర్‌లో కొనుగోలు కేంద్రం పరిశీలిస్తున్న డీసీసీబీ చైర్మన్ రమేష్‌రెడ్డి

వేల్పూర్, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి):ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సుమారు 1250 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు కొనసాగుతున్నాయని డీసీసీబీ చైర్మన్ రమేష్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన వేల్పూర్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిల మార్గదర్శకత్వంతో ఉమ్మడి జిల్లాలో ముమ్మరంగా వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు కొనసాగుతున్నాయన్నారు. ఇందులో సగం వ్యవసాయ సహకార సంఘాలకు, మరోసగం డ్వాక్ర మహిళ సంఘా ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో ప్రభుత్వం ద్వారా గన్నీ బ్యాగులు, లారీలు, ఆన్‌లోడింగ్ లు ప్రభుత్వ పర్యవేక్షణలో త్వరిత గతిన జరుగుతుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండి ఇప్పటి వరకు నిజామాబాద్ జిల్లాలో రూ. 8 లక్షల క్వింటాళ్ల టార్గెట్‌లో రూ. 2 లక్షల క్వింటాళ్ల సన్నరకాలు, రూ.50 వేల క్వింటాళ్ల దొడ్డురకం వడ్లను కొనుగోలు చేయడం జరిందన్నారు. కామారెడ్డి జిల్లాలో రూ. లక్ష 60వేలు సన్న రకాలు, దొడ్డు రకాలు రూ. 40 వేల క్వింటాళ్ల కొనుగోలు చేయడం జరిగింద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విదంగా మనరాష్ట్రంలో సన్నర కాలకు క్వింటాళ్లకు రూ. 500 చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు,సహకార సంఘం డైరెక్టర్లు, రైతులు ఉన్నారు.

బోధన్‌రూరల్: రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి బోధన్ మార్కెట్ కమిటీ ఇన్‌చార్జి చైర్మన్ చీల శంకర్ అన్నారు. సోమవారం సాలూర మండలంలోని తగ్గెల్లి గ్రామంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాలూర సొసైటీ చైర్మన్ అల్లె జనార్ధన్, వై.నరేందర్ రెడ్డి, దేవురావు, మాణిక్ రావు, అంబాదాస్, విఠల్, లక్ష్మీబాబు, స్వప్న, సాయిలు, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: మండలంలోని ఉప్లూర్ గ్రామాలలో కమ్మర్‌పల్లి సింగిల్ విండో ఆధ్వర్యంలో సోమవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ రేగుంట దేవేందర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, రాష్ట్ర నాయకుడు బద్దం చిన్నారెడ్డి, మాజీ ఎంపీటీసీ పిప్పెర అనీల్, వీడీసీ అధ్యక్షుడు కొమ్ముల రాము రెడ్డి, క్లస్టర్ అధికారి నర్సింగ్ రావు, ఏఈవో రమేష్, కార్యదర్శి నరేందర్, డైరెక్టర్లు తదితర రైతులు పాల్గొన్నారు.

నవీపేట: మండలంలోని నందిగామ, బినోలలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఐకేపీ ఆధ్వర్యంలో ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏఎంసీ వైస్ చైర్మన్ రాంచందర్, మాజీ సర్పంచ్ కోస్లీ లావణ్య, శ్రీనివాస్, బుజ్జన్న, భూంరావు, విజయ్, పోశెట్టి, గంగాధర్, ఏపీఎం, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి:మండలంలోని పుప్పాలపల్లి, గన్యతండా గ్రామాలలో అర్గుల్ సింగిల్ విండో ఆధ్వర్యంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ ఆర్మూర్ గంగారెడ్డి ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి తమ ధాన్యాన్ని విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సీఈవో తిరుపతి రెడ్డి, నాయకులు చింత మహేష్, సంతోష్, వసంత్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

వేల్పూర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకల్లో
మాల మాదిగల మధ్య వాగ్వాదం

వేల్పూర్ , ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి):వేల్పూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా మాల మాదిగ కులస్థుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసే విషయంలో మొదటిగా తామంటే తాము పూలమాలలు వేస్తామంటూఇరువురి కులస్థుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఉదయం 8 గంటల సమయంలో మాలలు, మాదిగలు వేరువేరుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కాగా మాదిగల ర్యాలీ మొదలు అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకుంది. కొంత ఆలస్యంలోనే మాలల ర్యాలీ కూడా అక్కడకు చేరుకుంది. అనంతరం మాదిగలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసేందుకు ప్రయత్నించగా వారిని మాలలు అడ్డుకున్నారు. ప్రతీ సంవత్సరం అంబేద్కర్ జయంతి వేడుకలకు తామే సొంత డబ్బుల ఖర్చులతో డెకరేషన్ చేస్తున్నామని ముందుగా తామే విగ్రహానికి పూలమాల వేయడం ఆనవాయితీగా వస్తుందని మాల అంబేద్కర్ సంఘం సభ్యులు వివరించారు. ప్రతీసారి మాలవారే విగ్రహానికి పూలమాలలు వేస్తున్నందున ఈ సారి తామకు అవకాశం ఇవ్వాలని మాదిగలు కోరారు.ఈక్రమంలో మాదిగలు పూలమాలలు వేసేందుకు గద్దెపైకి వెళ్లే ప్రయత్నం చేస్తుండడంతో వారిని మాలలు అడ్డుకున్నారు. సుమారు అరగంట పాటు వారి ఇరువురి మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదం తలెత్తింది. ఒక దశలో ఒకరినొకరు తోపులాటకు దిగే పరిస్థితి ఏర్పడింది. దీంతో ఎస్సై సంజీవ్ పోలీసులతో అక్కడికి చేరుకుని మాల, మాదిగ కులస్థులతో మాట్లాడి నచ్చజెప్పి సముదాయించారు. కాగా మాలకులం నుంచి ఒకరు, మాదిగ కులం నుంచి ఒకరిని అంబేద్కర్ గద్దెపైకి ఎక్కించి ఒకేసారి విగ్రహానికి పూలమాలలు వేయించి ఇరువర్గాల వారిని శాంతింపజేశారు.

వీడీసీల మనసు మార్చాలని అంబేద్కర్‌కు వినతి

కమ్మర్‌పల్లి, ఏప్రిల్ 14: (ఆంధ్రజ్యోతి)కొన్ని గ్రామాలలో వీడీసీ ఆగడాలు మితిమీరి పోతున్నాయని గ్రామాల్లో గౌడ కులస్తులపై పెత్తనం చెలాయిస్తున్నారని వారి ఆగడాలకు కల్లెం వేసే విధంగా చేస్తూ మనసుమార్చుకునేలా చూడాలని కోరుతూ..సోమవారం కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో స్థానిక గౌడ యువజన సంఘ సభ్యులు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. తాజాగా ఎరగట్ల మండలం తాళ్లరాంపూర్ గ్రామంలో వీడీసీ సభ్యులు గౌడకుల సంఘ సభ్యులపై బహిష్కరణ వేటు వేయడంతో పాటు కల్లు విక్రయాలపై నిషేధంవిధించడం అన్యాయమన్నారు. కల్లుహర్తాల్ విధిస్తూ గ్రామాల్లో పెత్తందారి వ్యవస్థ కొనసాగిస్తున్నారని ఆరోపించారు.దేశప్రజల సౌకర్యార్థం రచించిన భారత రాజ్యాగాన్ని బేఖాతరు చేస్తూ పెత్తందారుల మారి గౌడ కులస్తుల ఉపాధిని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. వీడీఈ సభ్యుల మనసుమార్చి వారికి జ్ఞానాన్ని, బుద్ధిని ప్రసాదించాలని వినతి పత్రంలో వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులతో పాటు కమ్మర్‌పల్లి గౌడ కుల యువజన సంఘ సభ్యులు దశాగౌడ్, సత్యానారాయణ గౌడ్, నవీన్ గౌడ్,దూ లూర్ కిషన్‌గౌడ్, కృష్ణ గౌడ్, సత్యపాల్‌గౌడ్, దిలీప్‌గౌడ్, సల్లూరి కిషన్ గౌడ్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సిద్దుల గుట్టపై ప్రత్యేక పూజలు

పెర్కిట్,ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై సోమవారం ఆలయ కమిటి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శివాలయంలో పంచామృతం, బిల్వ పత్రాలతో అభిషేకం చేశారు. భక్తులకు ఎస్‌బిఐ డీజీఎం బిజయ్ కుమార్ సాహో, సుస్మిత దంపతులు భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు బి. సుమన్, పిసి గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరులో
ఆటోను ఎత్తుకెళ్లిన దుండగులు

దోమకొండ, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఇంటి ఎదుట పార్క్ చేసిన ఆటోను దుండగులు ఎత్తు కెళ్లిన సంఘటన భిక్కనూరు మండలకేంద్రంలో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. బాధితుడు, స్థానికుల వివరాల ప్రకారం నల్గొం డ జిల్లా నార్కెట్‌పల్లికి చెందిన సైదులు గత కొంత కాలంగా భిక్కనూరులో సిమెంట్ వర్క్స్ నిర్వాహకుడు బద్రి వద్ద పని చేస్తున్నాడు. ఎప్పటి లాగా తన ఆటో సోమవారం రాత్రి ఇంటి ముందు పార్క్‌చేసి నిద్రపోయాడు. తెల్లవారు జామున లేచిచూసే సరికి ఆటో కన్పించకపో వడంతో చుట్టుపక్కల వెతికిన ఫలితం లేకపోయింది. పక్కనే ఉన్న పెట్రోల్‌బంక్‌లోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా దాదాపు తెల్ల వారు జామున 4గంటల ప్రాంతంలో కామారెడ్డి వైపు ఆటోను ఎత్తుకెళ్తున్నట్లు రికార్డైంది. ఈ మేరకు భిక్కనూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయ్యడం జరిగిందని బాధితులు తెలిపారు.

ఇసుకను తోడేస్తున్నారు

● ఎల్లారెడ్డి మండలంలోని వాగుల నుంచి యథేచ్ఛగా ఇసుక తరలింపు
● అక్రమార్కులను పట్టించుకోని అధికారులు

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండల వ్యాప్తంగా అక్రమ ఇసుక తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. పోలీసులు, రెవెన్యూ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. దీనిని అక్రమార్కులు సొమ్ము చేసుకుంటూ లాభాలు గడిస్తున్నారు. మరోవైపు ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు జరిపితే భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.

● ప్రధాన వాగుల్లో..

మండలంలోని అడవి లింగాల, తిమ్మారెడ్డి, బాలాజీ నగర్ తండా, కళ్యాణి ప్రాంతాలలో ఉన్న వాగుల నుంచి ఇసుక అక్రమ రవాణాను రాత్రి వేళ నుంచి తెల్లవారుజామునే అనుకూలంగా మార్చుకుంటున్నారు. నెంబర్ ప్లేట్లు లేని ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తూ అనుకూలంగా ఉన్న ప్రదేశాలలో డంపు చేసి నిల్వ ఉంచుతున్నారు. దీని కారణంగా వాగు పరివాహక ప్రాంతాల్లో ఉన్న రైతులు సాగునీరు అందని దుస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● గ్రామ సమీపంలో ఇసుక డంపులు

ప్రస్తుతం గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో అక్రమార్కులకు పని సులువవుతోంది. మండలంలోని వాగు ప్రదేశాలు ఉన్న గ్రామాల్లో ఎటు వైపు చేసిన ఇసుక డంపులే కనిపిస్తున్నాయి.

● అధికారులకు తెలిసే దందా

కొందరు అక్రమార్కులైతే అధికారులకు బహిరంగంగానే కొంత ముట్ట జెప్పి తమ వ్యాపారం కొనసాగిస్తున్నారు. పోలీసు శాఖ అధికారులు అప్పుడప్పుడు ఇసుక తరలిస్తున్న వాహనాలను స్టేషన్‌కు తరలించి రెవెన్యూ అధికారులకు అప్పగిస్తున్నారు. ఆదివారం రాత్రి పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఎల్లారెడ్డి మండలంలోని అడవి లింగాల సమీపంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. అయినప్పటికీ ఈ అక్రమ రవాణా ఆగడం లేదు.



ఆదివారం రాత్రి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసిన పోలీసులు

● పడిపోతున్న భూగర్భ జలాలు

అక్రమ ఇసుక రవాణా ద్వారా భూగర్భ జలాలు 400 అడుగుల నుంచి 500 అడుగుల లోతుకు వెళ్లాయి. ఇసుక రవాణా కొనసాగుతున్న అనుమతులు లేకుండా తరలిస్తున్న అధికారులు తమ జేబులో నింపు కొంటూ పట్టించుకోకపోవడం విడ్డూరం. సంబంధిత అధి కారులు నిఘా పెంచి అక్రమ ఇసుక దందాకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది. వాగుల నుంచి అక్రమంగా జరుగుతున్న ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వాగు పరివాహక ప్రాంత రైతులు, ప్రజలు కోరుతున్నారు.



తిమ్మారెడ్డి వాగులో నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్

● ప్రత్యేక దృష్టి సారిస్తాం
- ప్రేమ్ కుమార్, తహసీల్దార్, ఎల్లారెడ్డి

అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటాం. అక్రమంగా ఇసుక తరలించే వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. వాగులవద్ద నిఘా పెంచి అక్రమంగా ఇసుక తరలకుండా చూస్తాం.



గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న జిల్లా చైర్మన్

పాఠకుల కోసం గ్రంథాలయాల్లో సౌకర్యాలు

● జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి

బోధన్‌రూరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): గ్రంథాలయానికి వచ్చే పాఠకుల కోసం అన్ని రకాల వసతులు, సౌకర్యాలు కల్పిస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. సోమవారం బోధన్ పట్టణంలోని గ్రంథాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో పాఠకుల కోసం నిర్మిస్తున్న షెడ్డును, మొరం పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు అని పోటీ పరీక్షల కోసం ప్రభుత్వ ఉద్యోగుల సాధన కోసం యువతకు కావాల్సిన అన్ని రకాల పుస్తకాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. గ్రంథాలయాలలో నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తలారి నవీన్ తదితరులున్నారు.

నిలిచిన గుత్ప లిఫ్ట్ నీటి విడుదల



లక్కంపల్లి శివారులో గుత్ప లిఫ్ట్ డెలివరీ ద్వారా నిలిచిన నీటి విడుదల

నందిపేట, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉన్న అర్గుల్ రాజారాం గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా నీటి విడుదల బంద్ అయ్యింది. పంటలు చేతికి రావడం, వరి పంట నూర్పిళ్లు, కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం తరలించడంతో అధికారులు గుత్ప లిఫ్ట్ ద్వారా నీటి విడుదలను నిలిపేశారు. సుమారు 34వేల 650 ఎకరాలకు యాసంగి పంటలకు సాగు నీరు అందించాలనే ఉద్దేశంతో 2024 డిసెంబరు 22న ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి గుత్ప లిఫ్ట్ ద్వారా నీటి విడుదల ప్రారంభించిన విషయం తెలిసిందే. నీటి విడుదల బంద్ కావడంతో మండలంలోని లక్కంపల్లి శివారులో ఉన్న డెలివరీ సిస్టర్న్ బోసిపోతుంది.

బీర్కూర్‌లో ఘనంగా కుస్తీ పోటీలు



బీర్కూర్‌లో కుస్తీ పోటీల్లో తలపడుతున్న మల్ల యోధులు

బీర్కూర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలో సోమవారం కుస్తీ పోటీలు నిర్వహించారు. ప్రతీ యేటా హనుమాన్ జయంతి సందర్భంగా గజ్జెలమ్మ జాతర ఉత్సవాలు కూడా నిర్వహిస్తారు. జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రథోత్సవం నిర్వహించారు. సోమవారం కుస్తీ పోటీలు నిర్వహించారు. అయితే కుస్తీ పోటీలను తిలకించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఇదిలా ఉండగా కర్ణాటక, మహారాష్ట్రల నుంచి మల్లయోధులు తరలివచ్చి కుస్తీ పోటీల్లో తలపడ్డారు. గెలుపొందిన వారికి గ్రామ పెద్దలు నగదు బహుమతులు అందజేశారు.

బషీరాబాద్ గంగమ్మ ఆలయంలో కొనసాగుతున్న ఉత్సవాలు

● రెండో రోజు యజ్ఞంలో పాల్గొన్న దంపతులు



యజ్ఞంలో పాల్గొన్న గంగపుత్ర దంపతులు

కమ్మర్‌పల్లి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బషీరాబాద్ కాడిచెరువులో కొలువుదీరి ఉన్న గంగపుత్రుల ఆరాధ్య దైవం గంగమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా రెండవ రోజు సోమవారం ఆలయప్రాంగణంలో స్థాపిత దేవతా హోమాలు, ఆలయ అర్చకుడు జగదంబాదేవి ఉపాసకులు మంత్రాజ్యం కృష్ణమాచార్యులు అద్వర్యంలో కళశ పూజ యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. యజ్ఞ కార్యక్రమంలో గంగపుత్ర సంఘానికి చెందిన దంపతులు పాల్గొన్నారు. కాగా మంగళవారం సహస్ర కుంకుమార్చాన కార్యక్రమాలు జరుగుతాయపి నిర్వాహకులు తెలిపారు. రెండో రోజు కార్యక్రమంలో గంగపుత్ర సంఘం సుంకెట నారాయణ, ఉపాధ్యక్షులు మోతే రవిందర్ సంఘ సభ్యులు గంగమ్మ దేవి దీక్షపరులు, గంగపుత్ర సంఘ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అధికారిక కార్యక్రమం అభాసుపాలు

● జనం లేక వెలవెలబోయిన రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం



రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఖాళీ కుర్చీలు



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ సోమవారం అధికారికంగా నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమం అభాసుపాలైంది. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో ఖాళీ కుర్చీలు దర్శనం ఇవ్వడంతో దళిత సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారికంగా నిర్వహించిన కార్యక్రమానికి సరైన సమాచారం ఇవ్వకపోవడంతో కార్యక్రమం వెలవెలబోయింది. దళిత సంఘాలు, ఇతర సంఘాలను జయంతి కార్యక్రమంలో భాగస్వాములు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కార్యక్రమంలో కనీసం వందమంది కూడా లేకపోవడంతో రాజీవ్‌గాంధీ ఆడిటోరియం పూర్తిగా ఖాళీ కుర్చీలతో దర్శనం ఇచ్చింది. దళిత సంఘాల నేతలు సైతం పూర్తిస్థాయిలో పాల్గొనక పోవడం అధికారుల నిర్లక్ష్యానికి కారణంగా తెలుస్తుంది. పూలాంగ్ వద్ద కూడా సరైన ఏర్పాట్లు చేయలేదని దళిత సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్ కార్యక్రమ నిర్వాహణపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. తమకు ఆహ్వానం పంపినప్పటికీ పూలాంగ్ వద్ద అధికారులు ఎవరూ లేకపోవడంతో ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల పాత అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన బాబు జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా దళిత సంఘాలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతీ సంవత్సరం అంబేద్కర్ జయంతి సందర్భంగా అధికారికంగా భోజన సౌకర్యం కల్పించడం ఆనవాయితీగా కొనసాగుతుండగా ఈ సారి భోజనాలు కూడా ఏర్పాటు చేయకపోవడంపై దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఖాళీ కుర్చీలతో కార్యక్రమాన్ని నిర్వహించిన అధికారులు చివరి నిమిషంలో నగరంలోని కంఠేశ్వర్ ఎస్సీ హాస్టల్ విద్యార్థులను పిలిపించి కొంతమేర ఖాళీ కుర్చీలను నింపడం కొసమెరుపు.

మోదీ ముస్లిం వ్యతిరేకి..

● ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ ముస్లిం వ్యతిరేకి అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ అన్నారు. సోమవారం రాత్రి జిల్లాకేంద్రంలోని ఖిల్లా రోడ్డులో వక్ఫ్ అమైన్‌మెంట్ బిల్లుకు వ్యతిరేకంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమీర్ అలీ ఖాన్ మాట్లాడుతూ వక్ఫ్ అమైన్‌మెంట్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలంతా ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా అనేక చట్టాలను తీసుకు రావాలని చూస్తోందన్నారు. వీటిని తాము అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లాకేంద్రంలోని ఖిల్లా రోడ్డులో వక్ఫ్ అమైన్‌మెంట్ బిల్లుకు వ్యతిరేకంగా నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న అమీర్ అలీ ఖాన్

భారతీయుల పవిత్ర గ్రంథమే భారత రాజ్యాంగం

● టీయూ వీసీ యాదగిరిరావు

డిచ్‌పల్లి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): భారతీయుల పవిత్ర గ్రంథమే భారత రాజ్యాంగం అని టీయూ వీసీ యాదగిరిరావు అన్నారు. సోమవారం తెలంగాణ విశ్వవిద్యాలయంలో మహనీయుల జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన సదస్సుకు ఉన్నత విద్యామండలి మాజీ వైస్ చైర్మన్ లింబాద్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత పోరాటం రాజ్యాంగంలో ఎంతో స్ఫూర్తినిచ్చిందన్నారు. ఉన్నత విద్యా మండలి వైస్‌చైర్మన్ లింబాద్రి మాట్లాడుతూ లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర విలువలను ముందుకు తీసుకుపోయిన ఘనత అంబేద్కర్‌దేనని లింబాద్రి కొనియాడారు. శాసన కార్య నిర్వాహక న్యాయశాఖ పని విధానాలను ప్రజలను సమోన్న తులుగా మార్చిన ఘనత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్‌మామిడాల, ప్రొఫెసర్ కనకయ్య, డాక్టర్ మోహన్‌బాబు, డాక్టర్ సంతప్, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

సుద్దపల్లి ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

డిచ్‌పల్లి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య గత రాత్రి డిచ్‌పల్లి మండలంలోని సుద్దపల్లి శివారులోగల గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని వారికి భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రతీ విద్యార్థి దురలవాట్లకు దూరంగా ఉండాలని తెలియజేశారు. నో స్మోకింగ్, నో డ్రింకింగ్, నో డ్రగ్స్ వంటి విషయాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ మల్లేష్, ఎస్సై ఎండీ షరీఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో నగర విద్యార్థి

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో నగర విద్యార్థి విజయ్ రాజ్ సత్తా చాటాడు. నగరంలోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన బోగం విజయ్ రాజ్.. స్థానిక ఎస్ఎఫ్ ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. గతేడు డిసెంబర్ 1వ తేదీన జరిగిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో భాగంగా మిస్టర్ అగస్టీన్ దండింగి వేణుగోపాల్, హలెల్ సంగీత పాఠశాల ద్వారా 1046 మంది విద్యార్థులు ఒక గంట సమయంలో కీబోర్డు వాయించారు. ఆ తర్వాత ఈ వీడియోని ఇన్‌స్టాగ్రామ్‌లో అప్‌లోడ్ చేశారు. దీన్ని గుర్తించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్.. విజయ్ రాజ్‌కి సర్టిఫికెట్స్‌ను అందజేసింది. కాగా.. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన విజయ్ రాజ్‌ను పలువురు ప్రముఖులు అభినందించారు.



గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు సర్టిఫికెట్‌తో విజయ్

బషీరాబాద్‌లో రక్తహీనతపై అవగాహన కల్పించిన సీడీపీవో



బషీరాబాద్‌లో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సీడీపీవో

కమ్మర్‌పల్లి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బషీరాబాద్‌లో సోమవారం ఐసీడీఎస్ అద్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని ఐసీడీఎస్ సీడీపీవో స్వర్ణలత ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కిషోరబాలికలకు రక్తహీనతపై అవగహన కల్పించారు. అర్హులైన మహిళలకు సీమంతాలు, అరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రసన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ గంగహంస, పోషణ్ అభియాన్‌అధికారి ప్రశాంత్, అంగన్‌వాడీ టీచర్ల, అశావర్కలు తల్లులు గర్భిణులు బాలింతలు పాల్గొన్నారు.

పొద్దు పొడిచింది.. వేట మొదలైంది!

పెద్దకొడప్‌గల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): వేసవి రావడంతో ఆయా గ్రామాల్లోని చెరువుల్లో నీరు అడుగంటిపోతున్నాయి. గత రెండు నెలల కిందట వరకు ఏ గ్రామంలో చూసిన చెరువులు నీటితో కళకళలాడేవి. అయితే ఈ సంవత్సరం మార్చి మొదటి వారం నుంచే ఎండలు అధికంగా ఉండటంతో చెరువులన్నీ నీరు లేక వెలవెలబోతున్నాయి. మడుగులలో నీరు దగ్గరికి రావడంతో మడుగులలో ఉండే చేపల కోసం కొంగలు ఉదయాన్నే మడుగుల వద్ద వేటను కొనసాగిస్తున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు చెరువులు, కుంటలలో ఉన్న మడుగుల వద్ద కొంగలు బారులు తీరి వేటలో పోటీ పడుతున్నాయి. సోమవారం ఉదయం మండలంలోని ఓ చెరువులో కొంగలు చేపల వేట కోసం ఉదయం పోటీ పడుతుండగా ఆ చిత్రాన్ని ఆంధ్రజ్యోతి క్లిక్‌మనిపించింది.

ఫొటో న్యూస్



చెరువులో చేపలను వేటాడుతున్న కొంగలు

లబ్ధిదారులకు చెక్కుల అందజేత



చెక్కులను అందజేస్తున్న ప్రభుత్వ సలహాదారు పోచారం

బాన్సువాడటౌన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి):రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాల్‌రాజ్‌లు సోమవారం పోచారం నివాసంలో ముఖ్యమంత్రి సహాయనిధి లబ్దిదారులకు, డబుల్ ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులకు 20లక్షల 38వేల 500 రూపాయల చెక్కులను అందజేశారు.బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో ఒక్కరికి సీఎంఆర్ఎఫ్ కింద 14000, గ్రామీణ పరిధిలో 17 మందికి 4,14,000, బీర్కూర్ మండల పరిధిలో 2,08,500, నసురుల్లాబాద్ మండల పరిధిలో 2,49,000, కోటగిరి మండల పరిధిలో 15 మందికి 4,16,000, పోతంగల్ మండలపరిధిలో 8మందికి 2,40,000,రుద్రూర్ మండల పరిధిలో 80,000, వర్ని మండల పరిధిలో 86,500, చందూర్ మండల పరిధిలో 5 మందికి 2,21,000 , మోస్రా మండల పరిధిలో 11 మందికి 1,09,500 మొత్తం 75మందికి రూ.20,38,500 చెక్కులను అందజేశారు.అదేవిధంగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ బిల్లులు బాన్సువాడ పట్టణంలోని బీడీ వర్కర్స్ కాలనీ లబ్దిదారులకు 26,13,785,బోర్లం క్యాంపు లబ్దిదారులకు 47,20,000 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



ముంబాయి దుర్ఘటనలో మృతి చెందిన వారికి నివాళులర్పిస్తున్న సిబ్బంది

మద్నూర్,ఏప్రిల్14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని అగ్ని మాపక కార్యాలయంలో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభ మయ్యాయి.ఈసందర్భంగా అగ్ని మాపక ఇన్‌చార్జి అధికారి మధు మాట్లాడుతూ అగ్ని మాపక వారోత్సవాల 1944 ఏప్రిల్ 14న ముంబాయిలోని విక్టోరియా డార్క్ కార్గో వీసెల్ ఎస్ఎస్ పోర్టులో ఆయుధాలు, గన్ పౌడర్ కలిగిన నౌకలో పోర్ట్ స్ట్రక్కింగ్ అగ్నిప్రమాదం సంభవించి ఈ ఘటనలో 336 మంది ప్రజలతో పాటు 66 మంది అగ్నిమాపక సిబ్బంది మృతి చెందారని అందుకు నిదర్శనంగా ఏప్రిల్ 14న వారి మృతికి సంతాపం ప్రకటిస్తూ అగ్నిమాపక వారోత్సవాలువారం రోజులపాటు నిర్వహి స్తున్న ట్లు వెల్లడించారు.వారోత్సవాలలో భాగంగా పాఠశాలల్లో, బస్టాండ్లలో, ప్రజ లు రద్దీగా ఉండే ప్రదేశాలలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో సిబ్బంది నర్సింలు,దిగంబర్, పాల్గొన్నారు.

బాన్సువాడటౌన్: పట్టణంలోని అగ్నిమాపక కార్యాలయంలో సోమవారం అగ్నిమాపకశాఖాధికారి మదన్ వారోత్సవాలను ప్రారంభించారు. మొదటి రోజున జెండాను , వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది తదితరులున్నారు.

రేణుకా ఎల్లమ్మ కల్యాణానికి విరాళం



రేణుకా ఎల్లమ్మ కల్యాణానికి విరాళం అందజేసిన నాయకులు

రామారెడ్డి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కల్యాణానికి కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పదవేల రూపాయల విరాళం అందజేసినట్లు బీఆర్ ఎస్ మండల నాయకులు తోటరాజు తెలిపారు. ఈ సందర్భంగా సోమ వారం మాజీ ఎమ్మెల్యే అందజేసిన పదివేల రూపాయలను గౌడ సంఘం ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం ప్రతినిధులు మార్కండేయులు, దూలరి రాజేందర్ గౌడ్, రాజా గౌడ్ , లింబాద్రి గౌడ్, శంకర్‌గౌడ్,శ్రీనివాస్‌గౌడ్, నాయకులు, యువకులుతదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో మొక్కజొన్న పంట దగ్ధం

పెద్ద కొడప్‌గల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి):మండలంలోని వడ్లం గ్రామ శివారులో ఆదివారం సాయంత్రం మొక్క జొన్న పంటకు ప్రమాదవశాత్తు మంటలు అంటుకోవడంతో పంట పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యింది. వడ్లం గ్రామానికి చెందిన మల్లయాల హన్మండ్లు గ్రామ శివారులో తనకున్న 2.5 ఎకరాల చేనులో మొక్కజొన్న పంటనుసాగు చేశారు. ప్రస్తుతం పంట చేతికి వచ్చే దశలో ఉండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పంటకు నిప్పంటించారని బాధితుడు ఆరోపించారు. పంట సాగు కోసం వేలాది రూపాయలు అప్పు తీసుకవచ్చి పంట సాగు చేశానని పంట చేతికి వచ్చే దశలో ఉండగా అగ్ని ప్రమాదం జరగడంతో తనకు ఆర్థికంగా నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు.పంటలో కొంత భాగం కోసి కంకులను నిల్వచేశానని, అగ్ని ప్రమాదం జరగడంతో కంకులు కూడ అగ్నికి ఆహుతి అయినట్లు తెలిపారు. దీంతో తనకు సుమారుగా 1.5 లక్షల నష్టం జరిగిందని తెలిపారు.



అగ్ని ప్రమాదంలో కాలిపోయిన మొక్క జొన్న పంట

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

కామారెడ్డిటౌన్,ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి):కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓరియంటల్ పాఠశాలలో(2000-2001) పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు సోమవారం అపూర్వ సమ్మేళనంను నిర్వహించారు. చిన్ననాటి తీపి గుర్తులను నెమరువేసుకున్నారు. ఉపాధ్యాయులు మంచి బోధన వలన ప్రస్తుతం మంచి స్థాయిలో నిలిచామని తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం రూ.1లక్షను విరాళంగా అందించారు.అనంతరం వారికి చదువు చెప్పిన ప్ర. దానోపాధ్యాయుడు మురళీరెడ్డి, సుధాకర్, భాస్కర్‌శర్మలను సన్మానిం చారు. ముందుముందు పాఠశాల అభివృద్ధికి మరింత సహాయం అంది స్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రంజిత్‌కుమార్, చంద్రశేఖర్, అనిల్,కల్యాణ్, స్వామి,ప్రసన్న,సంధ్యకరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల అభివృద్ధికి విరాళం అందిస్తున్న పూర్వ విద్యార్థులు



పెద్దకొడప్‌గల్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



భిక్కనూరు ..



నిజాంసాగర్‌లో..

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

పెద్ద కొడప్‌గల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఊరూ వాడ, పల్లె పల్లెన సంబురంగా జరుపుకున్నారు. దేశానికి దిక్సూచిగా ఉండి తన సేవలను అందించిన అంబేద్కర్‌కు మహానీయుడా నీ సేవలు మరువలేం అంటూ నివాళులు అర్పించారు. పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో బడుగు బలహీన వర్గాల వారితో పాటు ప్రతి ఒక్కరూ అంబేద్కర్ సేవలను గుర్తు చేసుకుంటూ ఆ మహాత్మునికి నివాళులు అర్పించారు. ఆయా గ్రామాలలో ఉదయం అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి డిజె పాటలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. దీంతో పాటుగానే ఆయా గ్రామాలలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతు అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత కావడం వల్లే పేద ప్రజలకు అన్ని రంగాలలలో న్యాయం జరిగిందని కొనియా డారు. ప్రస్తుతం ప్రజలు అనుభవిస్తున్న హక్కులు అంబేద్కర్ పుణ్యమే అని పేర్కొన్నారు.

మాచారెడ్డి:మాచారెడ్డి, పాల్వంచ మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాలలో సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహనికి,చిత్రపటాలకు దళితసంఘాల అధ్యక్షులు,వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్: నిజాంసాగర్ మండలం కేంద్రంతో పాటు ఊరూరా 134వ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని సోమవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత ప్రజా ప్రతినిధులు విగ్రహానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జ్యోతిదుర్గారెడ్డి పాల్గొన్నారు. ఊరురాజరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో నాయకులుపాల్గొన్నారు.

మహమ్మద్‌నగర్: మహమ్మద్‌నగర్ మండలం నర్వగ్రామంలో డాక్టర్ బీఆర్ అంబ్కేదర్ జయంతి వేడుకలను అంబేద్కర్‌యువజన సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మురళి, కాశీరాం, సాయిలు,సొసైటి వైస్ చైర్మన్ నరసింహులు,కారోబార్ ప్రభాకర్, కాశీనాథ్, సాయిలు,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్:సదాశివనగర్‌మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో అంబేద్కర్ విగ్రహనికి,చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళ్లులర్పించారు. ఈ కార్యక్రమంలో విభాగ్ సహాసంయోజక్ బాల రాజ్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు అమృతరాజేందర్,ప్రధానకార్యదర్శి మన్నెకృష్ణ, కార్యదర్శి ప్రశాంత్, మహిళ కన్వీనర్ అమృతరవళి,క్రిష్ణమూర్తి, రాజేంద్ర ప్రసాద్,హేమలత, సుష్మ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గాంధారి:గాంధారి మండలంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ జిల్లా డైరెక్టర్ సాయికుమార్, ఏఎంసీ చైర్మన్ పరమేష్, వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మన్,మాజీ సర్పంచ్ సంజీవ్,మాజీ ఎంపీటీసీ తూర్పు రాజులు, పాల్గొన్నారు.

రామారెడ్డి: సమాజంలో మార్పు కోసం ఏర్పాటు చేయంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పూర్తిగా తీసుకోవాలని రామారెడ్డి మాజీ జడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దయానంద్ రెడ్డి నాయక్, రగోతం రెడ్డి, సల్మాన్, గంగ రెడ్డి, ఎల్లం. లక్ష్మణ్, శ్రీధర్, సత్యం, అంబేద్కర్ సంగం నాయకులు నన్ను రాజు, తదితరులు పాల్గొన్నారు.

నసురుల్లాబాద్: నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని ఆయా గ్రామాలతో పాటు ప్రభుత్వ కార్యలయాలు, అంబేద్కర్ విగ్రహాల వద్ద సోమవారం అంబేద్కర్ జయంతి ఉత్సవాలను అధికారులు, నాయకులు, అంబేద్కర్ సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీర్కూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెర్క శ్రీనివాస్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నసురుల్లాబాద్ మాజీ సర్పంచ్ అరిగే సాయిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది మల్లేష్, మైశయ్యగౌడ్, సాయిలు, ఖలీల్, మజీద్, యూసుఫ్, నాయకులు, అంబేద్కర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: రాజ్యాంగ సిద్ధాంతకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బిజెపి ఆధ్వర్యంలో బిజెపి మండల అధ్యక్షుడు నర్సింలు, పట్టణ అధ్యక్షుడు రాజేష్, బత్తిని దేవేందర్ సతీష్, పాల్గొన్నారు.

కామారెడ్డిటౌన్:రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పలు సంఘాల ఆధ్వర్యంలో రైల్వేకమాన్ వద్ద, మున్సిపల్ కార్యాలయం, అశోక్‌నగర్ కాలనీలలో గల ఆయన విగ్రహంకు,చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.జిల్లా గ్రంథాలయంలో చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. పట్టణంలోనిరైల్వే కమాన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్,బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ప్రదాన కార్యదర్శి నాగరాజు, కాంగ్రెస్ నాయకులు గోనెశ్రీనివాస్, తేజపు ప్రసాద్,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జూకంటిప్రభాకర్‌రెడ్డి,మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కుంబాల రవి,నాయకులు పాల్గొన్నారు.

బిచ్కుంద:రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఊరువాడ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళితసంఘాల అధ్యక్షులు,నాయకులు పాల్గొన్నారు.

బీర్కూర్: బీర్కూర్ మండలంలోని ఆయా గ్రామాలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం దళిత సంఘాల నాయకులు, వివిధ పార్టీల నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్: మద్నూర్ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా. బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జుక్కల్ మాజీ శాసన సభ్యురాలు కుమారి అరుణతార అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షులు తెప్పవర్ తుకరం, తులావర్ సంతోష్, ఉపసర్పంచ్ యాదవరావు, నాయకులు శివాజీ, సుభాష్, రాచుర్ వార్, వాంకరే సుభాష్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట: నాగిరెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని మండల అంబేద్కర్ సంఘం నాయకులు, అన్ని వర్గాల ప్రజలు, యువకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బాబు రావు, మాజీ జడ్పీటీసి జయరాజ్, అంబేద్కర్ సంఘాల నాయ కులు రవీందర్, లింగంపల్లి రాజు, పోచయ్య, ఆత్మకూర్ బాబురావు, సంజీవులు, జీవరత్నం, యాదగిరి, వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట: లింగంపేట మండలంలోని ఆయా గ్రామాల్లో భారత రత్నబిఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. లింగంపేట మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు నారాగౌడ్ రాజు, రఫీక్, ప్రసాద్‌గౌడ్‌లు, బీజేపీ మండలపార్టీఅధ్యక్షుడు క్రాంతికుమార్,ఉదయ్,దత్తురాంలు, బాలయ్యలతో పాటు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

భిక్కనూరు: భిక్కనూరు మండలకేంద్రంతో పాటుగా మండలంలోని అన్నిగ్రామాల్లో, మండలంలోని బీటీఎస్ చౌరస్తాలో గల తెలంగాణ యూనివర్సిటీ సౌత్‌క్యాంపస్‌లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నిగ్రామాల యువజనులు పాల్గొన్నారు.



రామారెడ్డిలో..



నిజాంసాగర్,గోర్గావ్‌లో నివాళ్లు అర్పిస్తున్న నాయకులు



అన్నారంలో..



నసురుల్లాబాద్‌లో..



ఎల్లారెడ్డిలో ..



మద్నూర్‌లో..



వాడి గ్రామంలో..



శాబ్దిపూర్‌లో ..

చెరువులో దూకి మహిళ ఆత్మహత్య

బాన్సువాడటౌన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): జీవితంపై విరక్తి చెంది చెరువులో దూకి మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బాన్సువాడ పట్టణంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని సిద్దిగల్లికి చెందిన సిద్ది బాలరాజు భార్య గంగామణి (45) అనారోగ్యం , ఆర్థిక సమస్యలతో బాధపడతోందని , జీవితం విరక్తి చెంది చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. సీఐ అశోక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

భక్తి శ్రద్ధలతో అయ్యప్ప జన్మదినోత్సవం

మద్నూర్,ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): స్వామియే శరణమయ్యప్ప నామస్మరణతో మండల కేంద్రం మారు మోగింది. సోమవారం శబరిమలై అయ్యప్ప స్వామి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని అయ్యప్ప భక్తులు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో జన్మదినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, అయ్యప్ప స్వాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

• ఐకేపీ ఏపీఎం

రామారెడ్డి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మహిళలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను స్ఫూర్తిగా తీసుకొని మహిళలు ముందుండాలని రామారెడ్డి ఐకెపి, ఎపిఎం ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. రామారెడ్డి మండలం గిద్ద మోసంపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆశాలను స్ఫూర్తిగా తీసుకొని మహిళలు అన్ని రంగాల్లో ముందుండి విజయం సాధించాలని పద్ధతులను అందజే శారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిసి మాజీ ఎం పీటీసీ ప్రవీణ్ గౌడ్, గ్రామ సంఘ అధ్యక్షుడు ఎండి నరుల్లా, గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్ల కృష్ణ, నాయకులు రాసోటి శ్రీనివాస్,జక్కులబాల రాజు, నాయిని రాజం, గిద్దగ్రామసంఘ అధ్యక్షురాలు దుమల భాగ్యలక్ష్మి, గిద్దమైసమ్మ గ్రామ సం ఘ అధ్యక్షురాలు సింగాణి పద్మ, సీసీప్రతాప్, వీవోఏలు శ్రీకాంత్,రుచిత తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఐకేపీ ఏపీఎం

పట్టణ పద్మశాలి సంఘం మహిళా కార్యవర్గం ఎన్నిక

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి మహిళాకార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు రవి కుమార్ నేత తెలిపారు. మహిళ పట్టణ అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఉపాధ్య క్షుడిగా మ్యాటర్ సుజాత, షేర్ల రూప, ప్రధాన కార్యదర్శి తమ్మల లాస్య, కోశాధి కారి గూడ మానస, కార్యదర్శులుగా త మ్మల గాయత్రి,మాలతి,లలిత,మమత, సలహాదారులుగా రాజేశ్వరి, న్యాయ సల హాదారులు సౌజన్య, డైరెక్టర్లుగా లక్ష్మీ, లావణ్య, సుజాత, నిఖిత, పావని, మధుమిత, పావని, స్వప్న, వరలక్ష్మిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి గ్రామంలో సోమవారం ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు గ్రామ అభివృద్ధి కొరకు సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శార్వాయి నరేష్‌గౌడ్, సంజీవులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ ప్రారంభం

రామారెడ్డి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండలం కన్నాపూర్ గ్రామంలో సోమవారం బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని ఎస్సీ కాలని చౌరస్తా వద్ద భీమ్ సేన సేవ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వారి సొంత డబ్బులు వేసుకొని మిని వాటర్ ట్యాంక్ నిర్మించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజానర్సు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది



నివాళ్లు అర్పిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు

కామారెడ్డిటౌన్,ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): అంబేద్కర్‌ను అడుగడుగున అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని బీజేపీ జిల్లా అధ్య క్షుడు నీలం చిన్నరాజులు విమర్శించారు. సోమవారం అంబేద్కర్‌జయంతి సందర్భంగా అశోక్‌నగర్ కాలనీలో గల అంబేద్కర్ విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అంబే ద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనివ్వకుండా ముంబైకి పార్థివదేహాన్ని తరలించి ఆ తరలింపు కయ్యే విమానచార్జీల బిల్లులు చెల్లించాలని అం బేద్కర్ సతీమణికి బిల్లులు పంపిన నీచాతిని చవ్మైన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని అన్నారు. శ్యామ్ ప్రసాద్‌ముఖర్జీ, పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆలోచన విధానాన్ని బలపరిచిన అంబేద్కర్‌కు ఆయన ఆలోచనలకు అనుగుణం గా ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం తగిన గౌరవం ఇస్తుందని తెలిపారు.దళితుడైన రామ్‌నాథ్ కోవింద్‌ను, ఆదివాసి బిడ్డ ద్రౌపది ము ర్మలను రాష్ట్రపతి చేసింది బీజేపీ పార్టీ అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా 12మంది దళితులకు,27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు మోదీ ప్రభుత్వం తమ కేబినెట్‌లో చోటు కల్పించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి నరేందర్‌రెడ్డి,స్టేట్‌కౌన్సిల్ మెంబర్ విపుల్‌జైన్, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్‌లు నరేందర్,శ్రీనివాస్, నాయకులు నందివేణు, లక్ష్మారెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్ - గుడ్ బ్యాడ్ అగ్లి
ప్రియా 70 - జాక్
ప్రియా 35 - అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి

బాన్సువాడ

మహేశ్వరి - జాక్
వెంకటేశ్వర - గుడ్‌బ్యాడ్‌అగ్లీ

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	170
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

